తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవునిగుట్టతండాలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఏప్రిల్ 23: అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. మండలంలోని దేవునిగుట్టతండాలో కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. రైతు బానోత్ తావూకు చెందిన ధాన్యం వర్షంతో తడవంతో వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో తూకాలు కాకపోవడంతో అనేక మంది రైతులు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్వహణ లోపంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జనగామలోని మార్కెట్ మూతపడడం ఇందుకు ఉదాహరణ అన్నారు. తేమ శాతం ఎక్కువ ఉందని, తాలు నెలకొందని రైతులను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సతాయిస్తున్నారని, దీనిని భరించలేని రైతులు వ్యాపారులకు ధాన్యం అమ్ముకుంటున్నారని ఎర్రబెల్లి అన్నారు. అనంతరం పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, వీరారెడ్డి అశోక్ రెడ్డి, బస్వ మల్లేశ్. ఎంపీటీసీ యాకూనాయక్, వంగ అర్జున్ పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 23 : మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మత్స్యశాఖ ప్రగతి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 732 చెరువులు, కుంటలున్నట్లు తెలిపారు. 173 మత్స్యశాఖ సహకార సంఘాలకు రూ.14 లక్షలకు జలాశయాలను లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. చెరువులు, కుంటల లీజు ద్వారా వస్తున్న ఆదాయాన్ని నిర్ణీత వ్యవధిలోపు ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారులు 21 మందికి రూ.5లక్షల చొప్పున మొత్తం రూ. కోటి 5 లక్షలు అందజేసినట్లు తెలిపారు. బీమా సౌకర్యంపై గ్రామ స్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి బీ నాగులు, ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణచందర్, ఫీల్డ్ మెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

జిల్లా విద్యాశాఖాధికారి రాము

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్న డీఈవో రాము

బచ్చన్నపేట, ఏప్రిల్ 23 : క్రమశిక్షణతోపాటు నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. మంగళవారం మండలంలోని రామచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశం లో రాము మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులతోపాటు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంమోహన్ రాజు, నోడల్ అధికారి మూర్తి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నీలం వేణు, ఉపాధ్యాయులు ఐలయ్య, ఉషారాణి పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

లింగాలఘనపురం, ఏప్రిల్ 23 : మద్యం సేవించి కారు నడిపినందుకు ఓ వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు విధించిందని ఎస్సై చింత రాజు తెలిపారు. మండలంలోని కుందారం క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేస్తుండగా కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఆదునూరి మహేశ్(35) మద్యం సేవించి కారునడుపుతూ పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా రూ. 2వేల జరిమానా, రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి ఆదేశాలిచ్చారని ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, CHINTALAPUDI CHAITHANYA BHARATHI (New Name), previously called BURRI CHAITHANYA BHARATHI (Old Name), and residing at # H.No. 6-2-79, Kakaji Colony, Hanamkonda, Warangal-506001.
NTW-14394

★I, MITTAPALLY SREEDHAR SWAMY (New Name), previously called MITTAPALLY SREEDHARA SWAMY (Old Name), and residing at # H.No. 3-16-197/6/C/2, Akshara Colony, Road No 6, Opp: Disha Akshara Nilayam, Peddammagadda, Warangal-506007.
NTW-14395

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly. Cell: 8121554649
NTW-323199

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం

- ఆరు గ్యారెంటీల పేర ప్రజలకు మోసం
- ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి
- గ్రామాల్లో ముమ్మర ప్రచారం

ఆగపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట, ఏప్రిల్ 23: ఆరు గ్యారెంటీల పేర హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేసిందని, వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి నేటికీ నెరవేర్చడం లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని గండిరామవరం, మాన్‌సింగ్ తండా, దొంగచెలిమెతండా, ఆగపేట, ఇసుకబాయి తండా, లోక్యతండా, సూర్యబండతండా, మచ్చుపహాడ్, ఇప్పలగడ్డ, గుంటూరుపల్లి, మల్కపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశాల్లో పల్లా మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా రూ.2లక్షలోపు పంట రుణాలు మాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకంలో తెల్లరేషన్ కార్డున్న మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి నేటికీ నెరవేర్చలేదన్నారు. రైతుల పంట రుణాల మాఫీని తాజాగా ఆగస్టు 15లోపు అమలు చేస్తామని యాదాద్రి నర్సింహస్వామి మీద ప్రమాణం చేయడం సిగ్గుచేటన్నారు. అబద్ధాలతో రేవంత్‌రెడ్డి ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుతారని విమర్శించారు. ఆసరా లబ్ధిదారుల పింఛన్‌ను డబుల్ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. జనగామ మార్కెట్‌లో తక్కువ ధరకు వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేస్తే రైతులు ఆందోళన నిర్వహించగా సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు క్వింటాలుకు రూ.30పెంచారన్నారు. తాను రైతులు, వ్యాపారులతో మాట్లాడిన అనంతరం రూ.300 పెంచారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ నినాదాన్ని ఢిల్లీలో వినిపించేందుకు భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మచ్చుపహాడ్‌లో వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

మండలంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుంటే కొట్లాడి తీసుకొస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది రాజిరెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, నాయకులు జంగిటి అంజయ్య, నీరేటి సుధాకర్, నర్ర వెంకటరమణారెడ్డి, ఆమెడపు కమలాకర్‌రెడ్డి, రామిని శివరాజ్, జాల కిషన్, ప్రతాప్, కున్సోత్ జయరాం నాయక్, ఎర్రుల ఏబ్నేజర్, లకావత్ కిరణ్, భూక్యా లాలు, బానోత్ మంగనీయ, రవీందర్ పాల్గొన్నారు.

ఆలయం వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

దుర్గామాతకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య పూజలు

జఫర్‌గఢ్, ఏప్రిల్ 23 : మండలంలోని సూరారంలో నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరయ్యారు. మంగళవారం అమ్మవారికి ఆయన పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దీవెనలతో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లిపాటి జయపాల్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, ఆకుల కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు తాటికాయల వరుణ్‌కుమార్, పెంతల రాజ్ కుమార్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ కే శంకర్, వంగ శ్రీనివాస్, కొమురయ్య పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 23 : మండలంలోని ఇప్పగూడెంలో పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు కొనసాగుతున్నాయి. మంగళవారం యాగశాల ప్రవేశం, మూల మంత్ర హవనం, చతుర్వేధ పారాయణం నిర్వహించినట్లు విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్ తెలిపారు. పురోహితులు బొర్రా హరికిషన్ శర్మ, పాండురంగ శాస్త్రి, విజయ సుబ్రహ్మణ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ లింగనబోయిన వెంకటేశ్వర్లు, కార్యదర్శి అన్నెపు యాకయ్య, డైరెక్టర్లు ఐలయ్య, లింగనబోయిన రవి, అన్నెపు రాములు, పిట్టల నాగరాజు, లింగనబోయిన ఎల్లయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని శ్రీ ఉమా నీలకంఠస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న ధ్వజ స్థంభ ప్రతిష్ఠాపన వేడుకలు మంగళవారం కొనసాగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు యెల్లంభట్ల శశిధర్‌శర్మ ఆధ్వర్యంలో ధ్వజ స్తంభానికి పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

జనగామరూరల్, ఏప్రిల్ 23 : మండలంలోని వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న వలబోజు ప్రవంతి పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు రూ.10 వేల విలువైన స్టేషనరీని మంగళవారం పంపిణీ చేశారు. హన్మంతాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలబోజు అంజనేయులు ఉద్యోగ విరమణ సందర్భంగా తనవంతు సాయం చేశానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ దూడల రమేశ్, అమ్మ పాఠశాల చైర్మన్ గర్దాసు లక్ష్మి , సభ్యులు నల్ల లలిత, బక్క విద్యారాణి, జగదాంబ, స్వరూప పాల్గొన్నారు.

ఆటోలో మరిచిపోయిన బ్యాగు అప్పగింత

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 23 : ఆటోలో మహిళ మరిచిపోయిన బ్యాగును 24గంటల్లో బాధితురాలికి అందించినట్లు సీఐ ముస్క రాజు తెలిపారు. పాలకుర్తికి చెందిన రామక రాజేశ్వరి సోమవారం పాలకుర్తి నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఆటోలో ప్రయాణించింది. ఆటోలో మరిచిపోయిన బ్యాగులో 3తులాల బంగారం, 50వేల నగదు ఉంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు 24గంటల్లో ఆటోను గుర్తించి రాజేశ్వరికి మంగళవారం బ్యాగును అప్పగించినట్లు సీఐ ముస్క రాజు తెలిపారు. ఎస్సై వినయ్, క్రైం సిబ్బంది కుమారస్వామి, రవిప్రసాద్, మారుతిని ఆయన అభినందించారు.

టార్పాలిన్లు అందుబాటులో ఉండాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

దేవరుప్పులలో మాట్లాడుతున్న రోహిత్ సింగ్

దేవరుప్పుల, ఏప్రిల్ 23: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మండలంలో ఆదివారం రాత్రి వర్షం కురిసిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పరిస్థితిని మంగళవారం డీఎస్‌వో రోజారాణి, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్‌తో కలిసి ఆయన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షంతో ఎలాంటి నష్టం జరగలేదన్నారు. కాంటా కాగానే వెంటనే రైస్‌మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని రోహిత్‌సింగ్ కోరారు. తహసీల్దార్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఏపీఎం వెంకట్‌రెడ్డి, సీసీ వసంత, గంగరాజ్ పాల్గొన్నారు

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : ఉప్పుగల్లు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ఆంజనేయులు మంగళవారం పరిశీలించారు. ఐకేపీ ఆధ్వర్యంలో 20రోజుల క్రితం ప్రారంభించిన కేంద్రానికి ధాన్యం రావడంలేదని నిర్వాహకులు తెలిపారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సంబంధిత అధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఐకేపీ క్లస్టర్ ఇన్‌చార్జి నర్సింగం ఉన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతామని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. మంగళవారం మండలంలోని విస్నూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డీఏవో వినోద్, డీసీఎస్‌వో రోజారాణి, డీటీఎస్ దేవానాయక్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించం

వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

జఫర్‌గఢ్‌లో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

జఫర్‌గఢ్, ఏప్రిల్ 23 : వైద్యులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించమని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. దవాఖానలోని సౌకర్యాలను, వైద్యుల పనితీరును పరిశీలించి రోగుల వివరాలు తెలుసుకున్నారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ దవాఖానలో బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి సుగుణాకర్‌రాజు, వైద్యాధికారులు సంధ్య, చంద్రమౌళి, లింగమూర్తి, శ్రీనివాస్, శంకర్, రజినీ, ప్రదీప్‌కుమార్, సంగీత, శోభ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : రోగులకు సేవలందించడంలో అలసత్వం వహించొద్దని వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ దవాఖానలో బయోమెట్రిక్‌ను అందుబాటులోకి తీసుకరావాలని కోరారు. సౌకర్యాలు మెరుగుపర్చాలన్నారు. కార్యక్రమంలో వెంట వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్లు సంధ్య, చంద్రమౌళి, లింగమూర్తి, శ్రీనివాస్, జనార్దన్, రజినీ, శంకర్, వీరాంజనేయులు, ప్రదీప్‌కుమార్, సంగీత, శోభ, సీహెచ్‌వో సాంబయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై విచారణ

రికార్డులను పరిశీలిస్తున్న కరుణాకర్

రఘునాథపల్లి, ఏప్రిల్ 23: 'స్వచ్ఛభారత్ మిషన్'లో భాగంగా మండల కేంద్రంలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలపై మంగళవారం ఎస్పీఎం జిల్లా కోఆర్డినేటర్ కే కరుణాకర్ విచారణ చేపట్టారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఈవో పీఆర్డీ వెంకటేశ్వర్లు రఘునాథపల్లి గ్రామపంచాయతీకి చేరుకుని పంచాయతీ కార్యదర్శి కవిత నుంచి రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు. సర్పంచ్‌లు సఫియాబేగం, పోకల శివకుమార్ హయాంలో 2017 నుంచి ఇప్పటివరకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులుగా గంగాభవాని, శ్రీకాంత్ పనిచేసిన నేపథ్యంలో లబ్ధిదారులకు బిల్లులు చెల్లించలేదని పలువురు ఇటీవల ప్రగతిభవన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత అధికారులు మంగళవారం లబ్ధిదారులను విచారించగా అనేక మందికి బిల్లులు రాలేదని వెల్లడైంది. అయితే బిల్లులు తీసుకున్నట్లుగా రశీదులున్నాయని, ఇవి నకిలీవా, నిజమైనవా.? అనేవి పరిశీలించాల్సి ఉందని ఎస్పీఎం జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

పూజలు నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు

ఘనంగా గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

రఘునాథపల్లి, ఏప్రిల్ 23: మండలంలోని వెల్దిలో గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని మంగళవారం యాదవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాదేవి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి వేదపండితుల సమక్షంలో పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ప్రజలను, పాడి పంటలను చల్లగా చూడు తల్లీ అని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు రాపాక వెంకటయ్య, నక్కల ఆశయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇలబోయిన ఐలయ్య, కార్యదర్శి రాపాక శ్రీనివాస్, కోశాధికారి జక్కుల శ్రీనివాస్, సభ్యులు జక్కుల ఉపేందర్, రాజు నక్కల యాదగిరి పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు పూజలు చేస్తున్న అర్చకులు

తరిగొప్పలలో గ్రామదేవతలకు పూజలు

తరిగొప్పుల, ఏప్రిల్ 23 : దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లమ్మ, పెద్దమ్మ, బొడ్రాయి, హనుమాన్ ఆలయాల్లో స్థానికులు పూజలు నిర్వహించారు. వేదపండితులు సోమయ్యాచారి, సతీశ్‌శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం వద్ద పూజలు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన బొడ్రాయికి మహిళలు బిందెలతో నీళ్లు పోసి అభిషేకించారు. బుధవారం(నేడు) దుర్గామాత, ఎల్లమ్మ, పెద్దమ్మ, మాతమ్మ, పోచమ్మకు మహిళలు బోనాలు సమర్పించనున్నారు.

దుర్గామాత ఆలయానికి విరాళాలు

తరిగొప్పుల : మండల కేంద్రంలో నిర్మించిన దుర్గామాత ఆలయానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బేడబుడిగ జంగం సంఘం నుంచి మంగళవారం రూ.75,116 అందించారు. శాలివాహన సంఘం రూ. 64వేలు, మండల కేంద్రానికి చెందిన వంగపల్లి కిష్టయ్య రూ.10,116లు ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరు లింగం, చెన్నూరి సంజీవ, పింగిళి జగన్మోహన్‌రెడ్డి, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, భూస యాదయ్య, దామెర ప్రభుదాసు, అంకం రాజారాం, సుంకరి యాదగిరి, ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి, కొయ్యడ శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

చలి వేంద్రాన్ని వినియోగించుకోవాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 23: వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై దూది మెట్ల నరేశ్ అన్నారు. మండల కేంద్రంలోని అండర్‌పాస్ వద్ద లక్ష్మి, సంధ్య వైస్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై ప్రారంభించారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కంచనపల్లి సొసైటీ చైర్మన్ చీమలపాటి రవిందర్, మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్, బీజేపీ నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు కావటి యాదగిరి, సాయి, నవీన్, సంతోష్, ద్వావర యాకయ్య, మార్క వెంకట్‌రెడ్డి, మరాఠి శ్రీశైలం పాల్గొన్నారు.

సోమేశ్వరాలయం వద్ద గిరిప్రదక్షిణలో భక్తులు

క్షీరగిరి క్షేత్రంలో గిరిప్రదక్షిణ

పాలకుర్తి, ఏప్రిల్23: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మంగళవారం తెల్లవారుజామున భక్తులు గిరి ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం క్షీరగిరి చుట్టూ భక్తులు భజనలు చేశారు. సోమేశ్వరుడికి పూజలు నిర్వహించి పక్కనే ఉన్న లక్ష్మీనరసింహస్వామికి మొక్కులు చెల్లించాలిరు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పాటిమీద ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గంగు దీపక్ పాల్గొన్నారు.

108 బంగారు పద్మాలతో పూజలు

స్వామివారిని దర్శించుకుటున్న భక్తులు

చిల్పూరు, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామికి మంగళవారం అష్టాదశ పాద పద్మారాధన పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వారిని అలంకరించి, తిరుపతిలో నిర్వహించినట్లు 108 బంగారు పుష్పాలతో పూజలు చేశారు. ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ అష్టాదశ పాద పద్మారాధన పూజలు ప్రతి మగళవారం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి–శంకరలక్ష్మీ దంపతులు, హెడ్‌కానిస్టేబుల్ యాదగిరి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేష్, వీరన్న, కృష్ణ, మహేశ్, రాజశేఖర్, విశాల్ పాల్గొన్నారు.

నా బిడ్డకు ప్రాణ బిక్ష పెట్టండి

- కడుపులోని కణితిని తొలగించాలి
- ఆపరేషన్‌కు దాతలు సాయం చేయండి..
- ఆపన్న హస్తం కోసం ఓ పేద తండ్రి ఎదురుచూపు

బచ్చన్నపేట, ఏప్రిల్ 23 : 'నా బిడ్డకు ప్రాణబిక్ష పెట్